క్లుప్తంగా

ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలి



బైలుగుడలో వైఎస్సార్ పోషణ్ కిట్లను అందజేస్తున్న వైస్ ఎంపీపీ ఆనందరావు

డుంబ్రిగుడ: మండలంలోని కంద్రుం పంచాయతీ బైలుగుడ అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కిట్లను గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు బుధవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణులు, బాలింతల్లో రక్తహీనతను నివారించేందుకు వైఎస్సార్ పోషణ కిట్ల ద్వారా బలవర్ధకమైన పోషకాహారం అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. నాయకులు శోభన్‌బాబు, కృష్ణ, సుమన్, కిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

200 పశువులకు ఎల్ఎస్‌డీ వ్యాక్సిన్



చినరెల్లంగిపాడులో పశువులకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

రాజవొమ్మంగి: మండలంలోని బడదనాంపల్లి పంచాయతీ చినరెల్లంగిపాడులో బుధవారం 200 పశువులకు లంపీ స్కిన్ డిసీజ్ నివారణ వ్యాక్సిన్ వేసినట్టు పశువైద్యాధికారి సీహెచ్.తరుణ్ తెలిపారు. అమ్మిరేఖల గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించి, పశువులకు వ్యాక్సిన్ వేయనున్నట్టు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెటర్నరీ అసిస్టెంట్లు కిషోర్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లక్ష్మి

రంపచోడవరం: మాతా శిశు సంరక్షణ ఎంతో బాధ్యతాయుతమైందని ఆ దిశగా నర్స్ లు, మిడ్ లెవల్ ప్రొవైడర్లు అవగాహనతో పనిచేయాలని రంపచోడవరం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి అన్నారు. మాతా శిశు సంరక్షణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. . ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ బిడ్డలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందుకోసం ఇన్ఫర్మేటివ్ చార్టులు, పలు రకాల మాధ్యమాలను వినియోగించి అర్థమయ్యేలా తల్లులకు వారి కుటుంబసభ్యులకు తెలపాలన్నారు. తల్లులు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా కూడా సమాచారం అందజేయాలని సూచించారు.

కమ్యూనిటీ హెల్త్ కేర్ సంఘం నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులు

రంపచోడవరం: జిల్లా కమ్యూనిటీ పారా మెడికల్, హెల్త్ కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ సమావేశం రంపచోడవరంలోని స్థానిక కల్యాణ మండపంలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో రాజమహేంద్రవరానికి చెందిన ఫస్ట్ ప్లస్ ఎమర్జెన్సీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బి.ఆర్. కళాధర్‌రెడ్డి సభ్యులకు వైద్య విజ్ఞాన తరగతులు నిర్వహించారు . అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకర్‌రావు, కార్యదర్శి వి.బి.టి.రాజు, తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ గంగుమళ్ల రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన సంఘం కన్వీనర్‌గా కె.జగదీష్ , కో-కన్వీనర్లుగా బి.వి. సత్యనారాయణ , సిల్వెస్టర్, ఎం.వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నాయకులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

వనమంతా సంబరం

- ఘనంగా ఆదివాసీ దినోత్సవం
- వాడవాడలా భారీ ర్యాలీలు
- అమరవీరులకు ఘన నివాళి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



కోడిపుంజువలసలో కేక్ తినిపిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అనంతగిరిలో మాట్లాడుతున్న ఎంపీపీ శెట్టి నీలవేణి తదితరులు



చింతపల్లి లో పాల్గొన్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య తదితరులు



డుంబ్రిగుడలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, గిరిజన సంఘం నాయకులు



ముంచంగిపుట్టులో దుస్తులు పంపిణీ చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్,నేతలు



అరకులోయలో ఆదివాసీల వేషధారణలో వైఎస్సార్‌సీపీ నాయకులు



మహదేవపురంలో గిరిజన సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



జీకేవీధిలో జెండాను ఆవిష్కరిస్తున్న నడిపి పడాల్



కొయ్యూరులో ర్యాలీ చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నేతలు



మాడుమిల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ నాయకులు, అధికారులు



అడ్డతీగలలో వాల్మీకి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ సంఘాల నేతలు

అరకులోయ టౌన్: అడవిబిడ్డలు ఆనందంగా పండగ చేసుకున్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మన్యమంతా సందడి నెలకొంది. కేక్ కట్ చేశారు. వాడవాడలా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల గిరిజన వేషధారణతో, థింసా నృత్యాలతో సందడి చేశారు. గ్రామాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఆదివాసీ పోరాట యోధులకు ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు ఆదివాసీ చట్టాలపై అవగాహన కల్పించారు. గిరిజన పండగలు, కట్టుబాట్లను వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అన్ని పార్టీల నాయకులు తరలివచ్చారు. గిరిజన, ఆదివాసీ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు వేడుకలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఆదివాసీ, గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ చట్టాలు, హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించినపుడే ఆదివాసీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పిల్లలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించి గిరిజనాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. జీవో నెంబర్ 3ని పటిష్టంగా అమలుచేయాలని కోరారు. ఆదివాసీల అభ్యున్నతికి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమాన్ని కొనియాడారు.

– అరకులోయ మండలం కోడిపుంజువలసలో జరిగిన ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాంగి చిన్నారావు, సమర్థి భాస్కర రావు, శెట్టి అప్పాలు తదితరులు పాల్గొన్నారు. బొండాంగుడలో సర్పంచ్ పెట్టెలి సుస్మిత, వైస్ ఎంపీపీ రామన్న, పార్టీ అధ్యక్షుడు కొర్రా గాసి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కిల్లో రాజరమేష్, నాయకులు సాంబ, బాలరాజు, సుక్ర, సోమేష్, నర్సింగ్, నగేస్, రఘునాథ్‌లు పాల్గొన్నారు. బెంజిపూర్ లూథరిన్ చర్చిలో మిషన్ డైరెక్టర్ సంజీవ్ కుమార్, లోతేరు పంచాయతీ పొలంగుడలో హెచ్‌జెసీఎం స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మాణిక్యం, పప్పుడువలసలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రామారావు, జీనబంధు, మల్లేష్, కోగేష్, తదితరులు పాల్గొన్నారు. అరకులోయలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, బ్రమరికామయ్య విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఎంఈవో త్రినాథరావు, నాయకులు నారాయణ, రాజారావు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద గిరిజన ఉద్యోగులు సాంబశివరావు, సోమేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.

అనంతగిరి: మండల కేంద్రంలోని శెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ గంగరాజు, సర్పంచ్ మోస్య, దేముడు, మల్లేశ్వరరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండల కేంద్రం, కంద్రుంలో జరిగిన కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పోతురాజు, సూర్యనారాయణ, సత్యనారాయణ,మాజీ సర్పంచ్ సురేష్, కుమారి, హెచ్ఎం సంజీవరావు, టీచర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల గౌరవ అధ్యక్షుడు గండేరు చినసత్యం, ఆదివాసీ గిరిజన వికాస్ పరిషత్ జిల్లా కార్యదర్శి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కొర్రా పద్మ, సర్పంచ్ రాంబాబు, నాయకులు సన్యాసిదొర, కోటేశ్వరరావు, చిట్టిబాబు,కళ్యాణం నాగబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంలో జరిగిన ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: రింతాడలో జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల వారసులు సాగిన నడిపి పడాల్, ఉప సర్పంచ్ సోమేష్‌కుమార్, ఆదివాసీ జేఏసీ, ఉద్యోగ సంఘం నేతలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బాలరాజు, సీపీఎం , ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు సూరిబాబు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎంలు రామారావు, కుమార్, కేజీబీవీ ఎస్‌వో లక్ష్మీ, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో జయంతి, ఎంఈవో తమ్మారావు, ఎంపీపీ సార్ల లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ జాకబ్, నాయకులు అనిల్‌ప్రసాద్, లింగారెడ్డి, అర్జున్, మార్కురెడ్డి, మంగన్నదొర తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం జరిగిన వేడుకలో ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, తహసీల్దార్ వైవీ. సుబ్రహ్మణ్యాచారి, ఎంఈవో తాతబ్బాయిదొర, సర్పంచ్ రమణి, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, పలు సంఘాల నాయకులు సూరిబాబు, బాలకృష్ణ, అచ్చారావు, రామరాజు, ఉదయ్, కృష్ణ, శ్రీనివాస్, సర్పంచ్‌లు శివ, శుభలక్ష్మి, చంద్రుడు, గణలక్ష్మి, సత్యవతి, వైస్ ఎంపీపీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మామిడిగూడెం, కన్నాయిగూడెంలలో జరిగిన వేడుకలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు నాగేశ్వరరావు, వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు బాలకృష్ణ, నాయకులు వెంకటేశ్వర్లు,దుర్గారెడ్డి, శ్రీను, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: యార్లగడ్డ గిరిజన సంక్షేమ పాఠశాల, ఏకలవ్య, ఆశ్రమ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి, హెచ్ఎం ఝాన్సీరాణి, తహసీల్దార్ శ్రీనివాసరావు, డీటీ సుధాకరరావు, ఈవోపీఆర్డీ మధుసూదనరాజు, ఆదివాసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకటరమణారెడ్డి, శ్రీకాంత్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్ నీలకంఠం, వివిధ సంఘాల నేతలు రామకృష్ణ, భగత్‌రామ్, బాబూరావు, కొండలరావు,తిరుపతిరావు, పులిరాజు, ప్రసన్నకుమార్, ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో జరిగిన వేడుకలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ సతీష్‌లాల్ ఆదివాసీ చిన్నారులకు పలకలు, పెన్సిళ్లు, వృద్ధులకు రగ్గులు అందజేశారు.



రాజవొమ్మంగిలో చిన్నారుల థింసా నృత్యం



కంద్రుం పాఠశాలలో ఆదివాసీ వేషధారణలో విద్యార్థులు



యార్లగడ్డలో ఆదివాసీ జెండా ఆవిష్కరిస్తున్న నేతలు



ఎటపాకలో మాట్లాడుతున్న నాయకుడు వెంకటరమణ



కొయ్యూరులో చిన్నారుల వేషధారణ

సేంద్రియ కషాయాలపై అవగాహన



కోరాపల్లిలో కషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్న ప్రసాద్

జి.మాడుగుల: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా మండలంలో కోరాపల్లిలో రైతులకు కషాయాల తయారీపై రైతుసాధికార సంస్థ ఎం.నిట్టాపుట్టు ఇన్‌చార్జి ఎం .ప్రసాద్ బుధవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ యొక్క పంట పొలంలో విత్తనం నాటిన దశ నుంచి పంట కోత వరకు ఎటువంటి రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడకుండా ప్రకృతి సేంద్రియ పద్ధతుల్లో సేంద్రియ ఎరువులనే వాడాలని ఆయన కోరారు. పంటలో చీడపీడల నివారణకు ప్రకృతిలో లభించే ఆకులు, ఆవు మూత్రంతో కలిపి నాలుగు పొంగులు వచ్చే వరకు మరిగించి ఒక రోజంతా చల్చారి, వడకట్టి తగినంత నీరు కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యుడు నానాజీ, మహిళా రైతులు, ఐసీఆర్‌పీలు హిందుమతి, శాంతి, మండల ఇన్‌చార్జి వెంకట్ తదితరలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఆటల పోటీలు

అరకులోయటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వాలీబాల్, క్రికెట్, కబ్బడి, క్రీడలతో పాటు మహిళలకు కుర్చీ ఆటలు ఫైనల్ పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్స్‌పాళ్లు డాక్టర్ భరత్ కుమార్ నాయిక్, డాక్టర్ సీహెచ్.రామకృష్ణల ఆదేశాల మేరకు పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ కె.పుష్పరాజు, చలపతిరావు, స్పోర్ట్స్ ఇన్‌చార్జి నాగరాజు, కో ఆర్డినేటర్ డాక్టర్ కొండబాబు, ఎన్ఎస్ఎస్ పీఓలు విజయలక్ష్మీ, అనిత కుమారి, నాగేశ్వరరావు, గోపాలకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్



మాడుగుల ఆర్‌సీఎం బాలికోన్నత పాఠశాలలో డెమో నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది

నర్సీపట్నం : అగ్నిమాపక సిబ్బంది బుధవారం శ్రీచైతన్య స్కూల్లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాలు జరిగినప్పుడు మంటలను అదుపు చేయటం, ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఫైర్ ఆఫీసర్ స్వామి అవగాహన కల్పించారు.

మాడుగుల : అగ్నిమాపక శాఖ అధికారులు బుధవారం స్థానిక ఆర్‌సీఎం బాలికోన్నత పాఠశాలలో అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గ్యాస్, నీరు, అగ్ని ప్రమాదాలపై డెమో నిర్వహించారు. ఫైర్ అధికారి వడ్డాది రాజేశ్వరరావు, సిబ్బంది శ్రీనివాసరావు, నానాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు



రాజవొమ్మంగి లో డిజిటల్ క్లాసుల కోసం ఏర్పాటైన డిటిటల్ బోర్డు



గాంధీనగర్ పాఠశాలకు చేరిన టీవీలను పరిశీలిస్తున్న హెచ్ఎం సుభద్రమ్మ

రాజవొమ్మంగి: ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధనకు స్మార్ట్ టీవీలను ప్రభుత్వం మంజూరు చేస్తోంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు 10 స్మార్ట్ టీవీలు రాగా, వాటిని బుధవారం ఇన్‌స్టాల్ చేసి డిజిటల్ క్లాసులు ప్రారంభించినట్టు ఎంఈవో-1,2లు తాతబ్బాయిదొర, సూరారెడ్డి తెలిపారు. మండలంలో నాడు-నేడు పథకానికి ఎంపికైన మరో 34 పాఠశాలల్లో కూడా డిజిటల్ క్లాస్‌లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు చెప్పారు. ఆయా పాఠశాలలకు ఇప్పటికే 33 టీవీలు వచ్చాయని, వాటిని ఇన్‌స్టలేషన్ పూర్తికాగా బోధన ప్రారంభించనున్నట్టు తెలిపారు.

జి.మాడుగుల: మండలంలో గాంధీనగరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు బుధవారం డిజిటల్ బోధనకు సంబంధించిన టీవీలను రాష్ట్ర విద్యాశాఖ సరఫరా చేసింది. డిజిటల్ తరగతుల నేపథ్యంలో విద్యార్థినిలకు డిజిటల్ బోర్డులను ప్రభుత్వం సరఫరా చేసినట్టు హెచ్ఎం సుభద్రమ్మ తెలిపారు. ఈ పాఠశాలకు 164 సెంటీ మీటర్ల సైజ్ గల 10ఎల్‌జీ క్రియేట్ డిజిటల్ బోర్డ్‌లు వచ్చాయన్నారు.

137 మందికి కళ్లద్దాలు మంజూరు



మంజూరైన కళ్లద్దాలను చూపిస్తున్న వైద్యాధికారులు

పెదబయలు: మండలంలో వైఎస్సార్ కంటి వెలుగు ఫేజ్-3 కార్యక్రమంలో భాగంగా 137 మందికి కళ్లద్దాలు అందుబాటులో ఉన్నాయని స్థానిక ఆప్తమాలజిస్ట్ కిశోర్‌కుమార్ తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పెదబయలు, గోమంగి, రూఢకోట ప్రాథమిక కేంద్రాల పరిధిలో వైఎస్సార్ కంటి వెలుగు మూడు విడత కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా పెదబయలు పీహెచ్‌సీ పరిధిలో-68 మంది, గోమంగిలో-37 మంది, రూఢకోటలో-32 మందికి కళ్లద్దాలు మంజూరయ్యాయని త్వరలో ఆయా పీహెచ్‌సీల ద్వారా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. వైద్యాధికారులు నిఖిల్, కిరణ్‌కుమార్, సిబ్బంది వెంకటరావు, పార్వతమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి

- వాడవాడలా ఘనంగా నా భూమి- నా దేశం
- స్వాతంత్ర్య అమరవీరుల శిలాఫలకాల ఆవిష్కరణ



సీకరిలో శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వరహాలమ్మ, ఎంపీడీవో పూర్ణయ్య



బొడ్లంకలో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎంపీడీవో బాపన్నదొర తదితరులు



జి.మాడుగులలో శిలాఫలకం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్ రాంబాబు తదితరులు



ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పెదబయలు/జి.మాడుగుల/అడ్డతీగల: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి- నా దేశం కార్యక్రమాన్ని పురస్కరించుకొని మన్యంలోని పలు ప్రాంతాల్లో స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వీరులకు చిహ్నంగా శిలాఫలకాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనకు మహనీయులు చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా గ్రామస్తులతో కలిసి దేశవారసత్వ సంపదను కాపాడుకుంటాం.. భారతదేశం యొక్క ఐక్యమాత్యాన్ని పెంపొందిస్తాం .. దేశాన్ని రక్షించేవారిని గౌరవిస్తాం..అంటూ ప్రతిజ్ఞ చేయించారు. పెదబయలు మండలంలోని సీకరి పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోండా వరహాలమ్మ, ఎంపీడీవో ఎల్.పూర్ణయ్య, వైస్ ఎంపీపీ సోనె, సర్పంచ్ కృష్ణరావు, ఎంపీటీసీ వంతాల ఆనందరావు, రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ సన్యాసి, సచివాలయం కన్వీనర్ కనకరాజు, ఎంఈవో పుష్ప, ఏవో శ్రీనివాస్, సీకరి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం చలపతిరావు, కార్యదర్శి కాశీ, ఏపీవో రామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. జి.మాడుగులలో సర్పంచ్ కిముడు రాంబాబు, గ్రామసచివాలయ సిబ్బంది.ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అడ్డతీగల మండలంలోని బొడ్లంక, గొండోలు, కోనలోవ, ఎల్లవరం, తిమ్మాపురం తదితర ప్రాంతాల్లో జరిగిన నా భూమి- నా దేశం కార్యక్రమాల్లో ఎంపీడీవో కె.బాపన్నదొర, సర్పంచ్‌లు బోనెం రాఘవ, నాగులపల్లి రాఘవ, భూముల అర్జమ్మ, బెన్నోజి నూకరత్నం, పప్పుల సోమాలమ్మ, జేసీఎస్ కన్వీనర్ నక్కా మోహన్, ఏపీవోలు మణికుమారి, బి.చిరంజీవిరావు, జేఈ బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

రాజవొమ్మంగి: స్వచ్ఛమైన ప్రాణవాయువు కోసం పచ్చని మొక్కలు నాటాలని స్థానిక ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఎంపీడీవో యాదగిరీశ్వరరావులు పిలుపునిచ్చారు. నా భూమి-నా దేశం కార్యక్రమాల్లో భాగంగా బుధవారం వారు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. సర్పంచ్ రమణి, ఉపాధి ఏపీవో సురేష్‌కుమార్ పాల్గొన్నారు. ఏపీట్రాన్స్‌కో సబ్ స్టేషన్ ఆవరణలో ఏఈ సురేష్‌కుమార్ నేతృత్వంలో సిబ్బంది మొక్కలు నాటారు.

పోస్టాఫీసుల్లో జాతీయ జెండా అమ్మకాలు



పోస్టాఫీస్ వద్ద జాతీయ జెండాలను చూపుతున్న పోస్టుమాస్టారు ప్రసాద్, సిబ్బంది

రాజవొమ్మంగి: పంద్రాగస్టు పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక పోస్టాఫీస్‌లో రూ. 25లకే జాతీయ జెండాలను విక్రయిస్తున్నారు. సబ్‌పోస్ట్ మాస్టార్ కె.ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. మండలానికి 600లకు పైగా జెండాలు వచ్చాయని చెప్పారు. మండలంలోని 20 బ్రాంచ్ పోస్టాఫీసుల్లో కూడా వీటిని అందుబాటులో ఉంచినట్టు తెలిపారు.పోస్టాఫీసుల ద్వారా చౌకగా జాతీయ జెండాలను చౌకగా విక్రయిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సబ్‌పోస్ట్‌మాస్టారు ప్రసాద్ కోరారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

అనకాపల్లిటౌన్: కొత్తూరు ఏఎంఏఎల్ కళాశాల ఆవరణలో బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు జరిగాయి. శాఖ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ సరఫరాకు ఢోకా లేదు



వివరాలు వెల్లడిస్తున్న ఈఈ రామకృష్ణ

నర్సీపట్నం: సిబ్బంది సమ్మెలోకి వెళ్లినావిద్యుత్ సరఫరాకు ఎలాంటి సిబ్బంది లేదని నర్సీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వినియోగదారులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ నిరంతర సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు. డివిజన్ పరిధిలో 38 సబ్‌స్టేషన్లు ఉంటే వడ్డాది, కోటపాడు, పెదబొడ్డేపల్లి, సబ్బవరంలో పర్మినెంట్ సిబ్బంది నిర్వహణలో ఉన్నాయన్నారు. మిగిలిన 34 సబ్‌స్టేషన్లు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నిర్వహణలో ఉన్నాయన్నారు. నాలుగు సబ్‌స్టేషన్లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని సర్దుబాటు చేశామన్నారు. ఎమర్జెన్సీ సేవలకు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ లేబర్ సేవలను వినియోగిస్తున్నామన్నారు. నర్సీపట్నం, పాడేరు డివిజన్‌లలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించేందుకు జీఎం ప్లానింగ్ ప్రతాప్‌కుమార్‌ను నియమించారన్నారు. ఆయన ఆధ్వర్యంలో వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా చేయటం జరుగుతుందన్నారు.